కర్నూలు | నంద్యాల
వార్త
16 నవంబర్, 2024 శనివారం పేజీలు 4


# భక్తులతో కిక్కిరిసిన.. సంగమేశ్వరం



**కొత్తపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమితో శుక్రవారం సప్తనదుల సంగమేశ్వరంలో భక్తులతో కిక్కిరిసింది. ఆలయ పురోహితులు తిలకపల్లి రఘురామశర్మ దేవతామూర్తులకు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి కావడంతో సప్తనదుల సంగమేశ్వరంలో సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు భక్తులు కృష్ణానదిలో స్నానాలు అచరించి అరటి దొన్నెలతో దీపాలు వదిలి ఉమా మహేశ్వర ఆలయ ప్రాంగణంలో 365 ఒత్తులు వెలిగించి బ్రహ్మసూత్ర శ్రీ సంగమేశ్వరస్వామి వారికి అభిషేకాలు, శ్రీలలితాదేవికి శ్రీచక్ర కుంకుమార్చనలు వంటి విశేష పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సంగమేశ్వరునికి ప్రతే ్యక పూజలు నిర్వహించి కాయకర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తపల్లి ఎస్ఐ కేశవ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సమీపంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.

## లోకాయుక్త, మానవహక్కుల కమిషన్.. కర్నూలులోనే ఉంటాయి

**- రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఏపీ లోకాయుక్త సంస్థ, మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సి) కర్నూలులోనే ఉంటాయని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మంత్రి భరత్ మాట్లాడుతూ కర్నూలులో ఇప్పటికే నెలకొల్పిన సంస్థలు ఏవి కర్నూలు నుండి తరలించబోమని తెలిపారు. ఈవిషయంలో మంత్రి నారా లోకేష్‌తో చర్చించినట్లు తెలిపారు. ఈసంస్థలన్ని కర్నూలులోనే ఉంటాయని ప్రజలకు హామి ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవిషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల్లో హామి ఇచ్చినట్లుగా హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. కర్నూలు అభివృద్ధి కోసం సిఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు కర్నూలు అన్నిరంగాల్లో ముందుంచేందుకు తాను ఎంతో కృషి చేస్తున్నానని మంత్రి టీజీ తెలిపారు.



# కార్తిక పౌర్ణమితో పులకించిన.. శ్రీశైల గిరులు..!

**కార్తిక పౌర్ణమితో శ్రీశైలం గిరులు పులకించాయి.భక్తజనసంధోహంతో పురవీదులన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించారు. వేకువజాము నుంచే భక్తులు పాతళగంగలో పుణ్యస్నానాలాచరించుకోని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకున్నారు.శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్తికశోభతో కళకళలాడింది. ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.**





**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్11, ప్రభాతవార్త**

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** వేకువజామున గం.3.00 లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30 ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్బాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా రుద్రహోమం, మృత్యుంజయహోమం జరిపించబడు తున్నాయి. గర్బాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది. అదే విధంగా కార్తికమాస రద్దిరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తిక పూర్ణిమ మొదలైన రోజులలో కార్తికమాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు)శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది. కాగా సాధరణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకములకు, శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి వీలు కల్పించబడుతుంది.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసంతా క్యూకాంప్లెక్స్ లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

**అన్నప్రసాద వితరణ:** భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్న ప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

**లడ్డుప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి.







## శ్రీశైలదేవస్థానం ఈఓ గా.. చంద్రశేఖర్ అజాద్



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్15, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంకు నూతన ఈఓగా ఎస్.ఎస్. చంద్రశేఖర్ అజాద్‌ను నియమిస్తు ఏపి దేవ దాయశాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు వెలువరించింది. దేవదాయశాఖలో రిజనల్ జాయింటు కమీషనర్ తిరుపతి, ఫుల్ ఆడిషనల్ చార్జి బాధ్యతలు కార్యనిర్వహాణాధికారిగా శ్రీశైలదేవ స్థానంలో కొనసాగాలని ప్రభుత్వం జి.ఓ. ఆర్.టి.నెం.823ను విడుదల చేసింది. గతంలో శ్రీశైలదేవస్థానం ఈఓగా పనిచేసిన డి.పెద్దిరాజును గత నెలలో ప్రభుత్వ బదీలీ చేయడం జరిగింది. అ తరువాత తాత్కలికంగా మాత్రమే ఎసిగ పనిచేస్తున్న వారికి భాధ్యతలను అప్పగించారు. ఎస్.ఎస్.చంద్రశేఖర్ అజాద్ గతంలో 2013వ సంవత్సరంలో శ్రీశైలదేవ స్థానంకు 62వ ఈఓ గా కూడా విధులను నిర్వర్తించిన అనుభవం ఉంది. నేడు నూతన ఈఓ గా భాధ్యతలను స్వీకరించనున్నట్లు సమాచారం.

## ముఖ్యమంత్రిని కలిసిన.. మాజీ యంయల్ఏ భూమా



**నంద్యాల, నవంబరు 15, ప్రబాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నంద్యాల మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మానంద రెడ్డి కలిశారు. గురువారంరాత్రి పొద్దుపోయిన పిదప సియం కార్యాలయంలో హూమా సియంను కలిశారు. నామినెట్, ఎమ్మెల్సీల పదవులు ఎన్నుకుంటున ్న తరుణంలో భూమి సియంను కలువడము చాలా ప్రాదాన్యత సంచరించుకుంది. ఇద్దరు దాదాపు ఒక అరగంట పాటు నంద్యాల జిల్లా స్థితిగతుల గురించి చర్చించుకున్నట్లు సమాచారము.

## మాజీ యంపి యస్‌పివైరెడ్డికుమార్తెకు.. కోవెలకుంట్లలోషాక్..?

**: అప్పు చెల్లించాలని కారును అడ్డుకున్న అప్పుదారుడు సుధీరురెడ్డి?**
**: అప్పు అడిగినందుకు కారుతో గుద్దించబోయిన సుజలా?**





**నంద్యాల, నవంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల మాజీ యంపి యస్‌పివైరెడ్డి కుమార్తెకు కోవెలకుంట్లలో అప్పుదారుడు షాక్ ఇచ్చారు. అప్పు చెల్లించాలని కారును అడ్డుకోవడము జరిగింది. వివరాలోకి వెల్లితే నంద్యాల మాజీ యంపి యస్‌పివైరెడ్డి కుమార్తెకు సుజలా కోవెలకుంట్ల పట్టణంలోని జిసిఆర్ సుర్యనారాయనరెడ్డి, అతని కుమారుడు సుదీర్‌రెడ్డి దాదాపు రూ 10కోట్ల వరకు అప్పు ఉందని బాదితుడు సుదీర్‌రెడ్డి అంటున్నారు. వారి ఫ్యాక్టరీకి మా ఫ్యాక్టరికి సంబందించిన లావా దేవీలో ఆమె మాకు అప్పుఉన్నారని బాదితుడు అంటున్నారు. ఈవిషయంలో పలుమార్లు అడుగడం జరిగిందని చెప్పారు. అయితే ఆమె అప్పు గురించి అడిగిన ప్రతిసారి దాట వేస్తుందని చెప్పారు. అందులో బాగంగా శుక్రవారం మద్యహ్నం కోవెలకుంట్ల సర్కిల్ కార్యాలయం వద్ద అమె తారాస పడగా అప్పు ఇవ్వాలని తాను కోరడము జరిగింది. అయితే దానికి ఆమె స్పందించకుండా తన డ్రైవరుతో తను డీకొట్టి హత్య చేయడానికి యత్నించింది అని బాదితుడు సుదీర్‌రెడ్డి వాపోయారు కోవెలకుంట్ల చుట్టు పక్కల ఉన్నది ఒక ఫ్యాక్టరీ మాత్రమే దీని వల్ల దాదాపు 400మందికి జీవనోపాది కలుగుతున్నదని అలాంటి ఫ్యాక్టరీ మూత పడితే ఎంతో మంది రోడ్డున పడతారని అందుకే పోలీసులు జోక్యము చేసుకుని మాకు డబ్బులు ఇప్పించాలని కోరారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక దీప మహోత్సవం

## : ఆద్యంతం వైభవం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం.



**కర్నూలు, నవంబర్ 15, ప్రభాతవార్త :** కార్తిక దీపోత్సవం సమితి వారి ఆధ్వర్యంలో కార్తిక మహా దీపోత్సవం మరియు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కర్నూలు కెసి కెనాల్ వినాయక ఘాట్ దగ్గర ఘనంగా జరిగింది. శుక్రవారం సాయంకాలం పండు వెన్నెల లో వినాయక ఘాట్ దగ్గర కార్తీక మహా దీపోత్సవం ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అశేషంగా ఉత్సవంలో పాల్గొని తన్మయత్వంతో ఆనందం పొందారు. కార్తీకమాస దీపోత్సవ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ పీ. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, తదితరులు కార్తీక మాసం దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని జ్యోతిని వెలిగించారు, అనంతరం ఆకాశ దీపాన్ని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీక మాస దీపోత్సవ సందర్భంగా వినాయక ఘాటు నందు పార్వతీ పరమేశ్వర కళ్యాణోత్సవం కన్నుల పండుగ వైభవంగా జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ప్రజలందరికీ కార్తీకమాస దీపోత్సవము సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి రోజున కన్నుల పండుగగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆలూరులో ఎమ్మెల్యే పర్యటన

**ఆలూరు రూరల్, నవంబర్15, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో శ్రీ ఉరుకుందఈరన్న కొట్టాల కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే విరూపాక్షి పర్యటించారు. ఈ మేరకు కాలనీలోని డ్రైనేజీలు, సీసీ రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అలాగే ఉరుకుందఈరన్న స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి హారతి ఇచ్చి స్వామివారికి పూజలు నిర్వహించారు. అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా అందరు సుఖసంతోషాలతో బాగుండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెలే ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండయ్య, మాజీ ఎంపిటిసి రామ్‌గోపాల్, వైస్ ఎంపిపి వీరేష్, కో కన్వీనర్ వీరేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేదీప్యమానంగా యాగంటిలో.. కార్తీక పౌర్ణమి వేడుకలు

**- ఎర్రమల్ల పర్వత గిరుల్లో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతుల ఆకాశ మహాదీపోత్సవం**



**బనగానపల్లె, నవంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పాణ ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దంపతులు ఆయన కుమారుడు కాటసాని శివ నరసింహారెడ్డి దంపతుల ఆధ్వర ్యంలో క్షేత్రానికి ఎగువన ఎర్రమల్ల పర్వత గిరుల్లో శ్రీ ఉమామహేశ్వర నితా ్యన్నదాన సంస్థ దాతల సహకారంతో స్థూపం వద్ద సాయంత్రం 5.30గంటలకు ఆకాశ మహాదీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొని ఆలయంలో పూజలు చేసి దీపోత్సవంలో పాల్గొన్నారు. మహాదీపోత్సవ కార ్యక్రమంలో కాశిరెడ్డినాయన ఆశ్రమ నిర్వాహకుడు గణపతినాయన, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. భారీ నష్టం..!

**- తుఫాన్ ప్రభావానికి దెబ్బతిన్న వరి పంటలు**
**- ఆర్థికంగా నష్టపోయిన అన్నదాతలు**



**కౌతాళంరూరల్, నవంబర్15, ప్రభాతవార్త;** అకాల వర్షం అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టింది. మండలంలో తుఫాన్ ధాటికి వరిపైర్లు నేలవాలాయి. దీంతో అన్నదాతలు ఆర్థికంగా నష్టపోయారు. మండలంలోని బాపురం గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంటలు తుఫాన్ ధాటికి పూర్తిగా నేలవాలాయి. దీంతో అన్నదాతలు కన్నీరు పెడుతున్నారు. చేతికొచ్చిన పంట తుఫాన్ కారణంగా దెబ్బ తిందని వాపోతున్నారు. పంటల సాగుకు లక్షలాది రూపాయలను ఖర్చు చేశామని, అకాల వర ్షం ధాటికి పంట నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# కబ్జాకు గురైన తాతల ఆస్తి ఇప్పించి.. న్యాయం చేయాలి

- ఆస్తి అడిగితే కొట్టి చంపేస్తామని బెదిరింపు
- ఒత్తిడికి లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అభిరామ్
- ఆలూరు ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ అనుచరులు చంపేస్తామని బెదిరింపులు
- సోషల్ మీడియాలో వైరల్ ..



**ఆలూరు రూరల్, నవంబర్15, ప్రభాతవార్త:** ఆలూరు మండలం తుంబలబీడు గ్రామానికి చెందిన జయరాముడుకు 4ఎకరాల పొలం, 3 ఇళ్లు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా పెద్దకొడుకు అయిన అంజి దగ్గర జయరాముడు నివాసం ఉంటున్నారు. ఆయన ఆలనాపాలన మొత్తం అంజినే చూస్తుంటాడు. ఇందులో రెండవ కుమారుడు అయిన అభిరామ్ కరాటే మాస్టర్‌గా ప్రైవేట్ స్కూల్ పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగానే తనకు రావాల్సిన వాటా ఇవ్వాలని సోదరుడు అంజిని కోరగా ఆస్తిలో నీకు ఎలాంటి వాటాలేదని అభిరామ్ పై దాడిచేసి ఇంటి నుండి గెంటేశాడు. ఇందుకు వత్తాసు పలికిన తల్లి గాదె లింగమ్మను పైన కూడా దాడిచేసి ఇంటి నుండి గెంటేశాడు. పలుమార్లు అభిరామ్, గాదె లింగమ్మ పోలీస్‌స్టేషన్ చుట్టు తిరిగినా కూడా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఇటు రెవెన్యూ సిబ్బందికాని, పోలీస్ అధికారులు కాని ఎలాంటి న్యాయం చేయకపోవడం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు అభిరామ్ తెలిపారు. అదికాక గ్రామంలో కొంత మంది టీడీపీ నాయకులు నాకు ఫోన్ చేసి ఊరిలో అడుగుపెడితే నిన్ను, మీ అమ్మను చంపేస్తామని బెదిరిస్తున్నారని అభిరామ్ పేర్కొన్నారు. అంతేకాకుండా నా ప్రమేయం లేకుండా పంచాయతీ సెక్రటరీ నిఖిల్ మరియు రెవెన్యూ సిబ్బంది దగ్గర డబ్బులు తీసుకుని ఇంటి పట్టా, పాస్‌బుక్ అంజి, మా త ండ్రి జయరాముడు పేరు పై మార్చారని అభిరామ్ తెలిపారు. ఈ విషయం పై పంచాయతీ సెక్రటరీకి అన్నదమ్ముల ఆస్తి సమస్యా అని విన్నవించినా కూడా ఆయన వినకుండా వారి పేరు పై మార్చారని అభిరామ్ వాపోయాడు. ఇందులో ప్రధానంగా పంచాయతీ సెక్రటరీ వారి దగ్గర డబ్బులు తీసుకుని ఫేక్ ఇంటి పట్టా పుట్టించి మా తాత పేరు పై ఉన్న ఆస్తిని మా నాన్న పేరు పై రిజిస్ట్రేషన్ చేయించారని అభిరామ్ వాపోయాడు. తనకు జరిగిన అన్యాయాన్ని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్ ్జ వీరభద్రగౌడ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు వెళ్లగా ఇంటి గేటు బయట నుండే పంపించేశారని గాదె లింగమ్మ, అభిరామ్ తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని లేనియెడల మాకు ఆత్మహత్యే శరణ్యమని అభిరామ్ తెలుపుతున్నారు.

## రైతు ఆత్మహత్య..!



**క్రిష్ణగిరి, నవంబర్15, ప్రభాతవార్త** మండల పరిదిలోని చిట్యాల గ్రామానికి చెందిన బోయమాదన్న (59) అనే వ్యక్తి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి తన కున్న 2ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకొంటు తన పొలం ప్రక్కనున్న 4ఎకరాల పొలంను కౌలుకు తీసుకొని చేస్తున్నాడు. తన పొలంలో మామిడి చెట్లు నాటాడు. కౌలుకు తీసుకున్న పొలంలో మొక్కజొన్న సాగుచేశాడు. ఈ సంవత్సరం వచ్చిన అకాల వర్షాలకు పంట నాశనం అయింది. చేతికి ఏమి మిగులలేదు. పంట ఖర్చులకు 4లక్షలు, రాయలసీమ గ్రామీణబ్యాంకులో 2లక్షలు అప్పు చేశాడన్నారు. పంటలకు తెచ్చిన అప్పు తేరే మార్గం కనిపించక జీవితంపై విరక్తి చెంది బుదవారం రోజు పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినాడు. కుటుంబసభ్యులు గమనించి డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్క డ నుండి మెరుగైన చికిత్స కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోటుకోలేక గురువారం మరణించినాడు. భార్య లలిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ మల్లికార్జున తెలిపారు.

## కొత్తపల్లిలో కార్తీక శోభా

**కొత్తపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీపార్వతీదేవి సమేత శ్రీతాండవ మల్లేశ్వరస్వామివారికి ఆలయ అర్చకులు మల్లిఖార్జున ఆచారి కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం స్వామివారికి జలాభిషేకం, కుంకుమార్చన, పాలాభిషేకం, గర్భాలయంలో నిత్యం వెలుగుతున్న ఆఖండ జ్యోతి మంగళహారతులతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం సమయాల్లో శ్రీతాండవ మల్లేశ్వరస్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను భాజభజంత్రీల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో భక్తులు స్వామి వారికి కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## నాటుసారా తయారీదారులకు బెల్లం సరఫరా చేస్తే చర్యలు తప్పవు

**పత్తికొండ,నవంబరు 15,ప్రభాతవార్త**

నాటుసారా తయారీదారులకు బెల్లం సరఫరా చేస్తే చర్యలు తప్పవని సిఐ విశ్వేశ్వరరావు,ఎస్ఐ సాయిప్రవీణ్‌లు వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బెల్లం వ్యాపారస్తులతో సిఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారీదారులకు బెల్లం వ్యాపారస్తులు బెల్లం సరఫరా చేస్తే చర్యలు తప్పవన్నారు. 3కేజీల కంటే ఎక్కువ బెల్లం ఎవరికి అమ్మినా,ఎక్కువ బెల్లం అడిగిన వారి సమాచారం తెలపాలన్నారు.

## నేడు గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

**ఆళ్లగడ్డ, నవంబర్ 15, ప్రభాతవార్త:** రుద్రవరం మండల పరిధిలోని గ్రామపంచాయితీల అభివృద్ధి ప్రణాళిక కోసం రుద్రవరం మండల పరిషత్ సమావేశ భవనంలో శనివారం ఒకరోజు రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడిఓ భాగ్యలక్ష్మీ తెలిపారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమాలకు మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సర్పంచ్‌లు, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, గ్రామైక్యసంఘ అధ్యక్షులు, డిజిటల్ అసిస్టెంట్‌లు హాజరుకావాలన్నారు. ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి వచ్చేవారు తప్పకుండా అధార్‌కార్డు, దానికి లింక్ అయిన ఫోన్‌ను తీసుకురావాలని ఆమె తెలిపారు.

## ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు

**దేవనకొండ,నవంబరు 15,ప్రభాతవార్త**

దేవనకొండ క్రాస్ రోడ్డు సమీపంలోని కుంకనూరు రెవెన్యూ పరిధిలో వివాదాస్పదంగా ఉన్న ప్రభుత్వ భూమిని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ సూచనల మేరకు శుక్రవారం 591సర్వేనంబర్‌లో 6.59వంక పోరంబోకు భూమి ఉన్నట్లు మండల రెవెన్యూ అధికారులు గుర్తించారు. శుక్రవారం మండల తహశీల్దార్ లోకేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం ఆద్వర్యంలో 591సర్వేనంబర్‌లోని భూమిని సర్వేయర్లు కొలతలు వేసి ప్రభుత్వ వంక పోరంబోకు భూమిగా గుర్తించారు. అయితే 597సర్వేనంబర్ పట్టా భూమిలో కొందరు వేసిన బండలు ఆ సర్వేనంబర్ కోర్టు పరిధిలో ఇంజక్షన్ ఆర్డర్‌లో ఉందని ఈ మేరకు ఆ బండలను తొలగించడానికి సిఐ వంశీనాథ్ చర్యలు చేపట్టారు.

## పగిడ్యాల గ్రంథాలయంలో పుస్తకప్రదర్శనం

**పగిడ్యాల, నవంబరు 15,ప్రభాతవార్త**

పగిడ్యాల గ్రంథాలయంలో 75వ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా శుక్రవారం గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. వివిధరకాల పుస్తకాలను టేబుల్‌మీద ఏర్పాటు చేసి విద్యార్థులకు వాటి గురించి గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ వివరించారు. మత గ్రంథాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు,బాలల పుస్తకాలు, విద్యార్థుకు చూపించారు. విద్యార్థులు కూడాను సందేశాలు అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు విద్యారులు సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ విద్యార్థులకు చాక్లెట్లు అందజేశారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయాలి

**నందవరం, నవంబర్ 15, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలమయిందని సిపిఎం పార్టీ మండల నాయకుడు ఎల్లేస్, జిల్లా కమిటీ సభ్యుడు సి గురుశేఖర్ అన్నారు. శుక్రవారం మండల రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా చేసి ఎమ్మార్వో కే శ్రీనివాసులుకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ట్రూ అఫ్ చార్జీలు రద్దుచేయాలని, బెల్ట్‌షాపులు అరికట్టాలని, సూపర్ సిక్స్ హామిలు అమలుచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని మరిచారని తిను బండారాలపై, నిత్యావసర వస్తువుల దరలు కందిపప్పు, బియ్యం, మంచి నూనె, చింతపండు, కూరగాయాల ధరలు 40 శాతం వరకు పెరిగాయని వీటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందన్నారు. ఉచిత ఇసుక ఇస్తామని 100 రోజులైనా ఇసుక మాత్రం తక్కువ దరకు దొరకడం లేదన్నారు. కొత్త మద్యం పాలసీ తెచ్చి బెల్టుషాపులు విఫరితంగా పెరిగి ఎక్కడ పడితే అక్కడ షాపులు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలు చేస్తున్నారన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో మహిళలపై,స్త్రీలలపై, దళితులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకం, తల్లికి వందనం రూ.15 వేలు, 18 సంవ్సరాలు నిండిన మహిళలకు రూ.1500లు ఇస్తామన్న వాగ్దానం అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు దేవపుత్ర, స్వామిదాసు, నరసింహులు, పెద్దయ్య, దేవదాసు, సంతోష్, రవి, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ సిబ్బందిగానే గుర్తించండి

**-ఎంపీడిఓకు వినతిపత్రం అందజేసిన పంచాయితీ కార్యదర్శులు**

**బండిఆత్మకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:** సచివాలయంలో పనిచేసే సిబ్బందిలాగే తమను కూడ అలాగే చూడాలని బండిఆత్మకూరు మండల మండల పంచాయితీ కార్యదరు ్శలు అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్‌కార్యాలయం నందు సచివాలయం పనిభారం తగ్గించాలని గ్రామ పంచాయితీ సిబ్బందిగానే తమను చూడాలని ఎంపీడిఓ దస్తగిరికి వినతిపత్రం అందజేశారు.ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అదేశానుసారం చేపడుతున్న వివిధ సర్వేలు పనులను సచివాలయం సిబ్బందికి కేటాయించినట్లే పంచాయితీ కార్యదరు ్శలకు కేటాయించాలన్నారు. గ్రామ సచివాలయం ద్వారా చేపడుతున్న వివిధ సంక్షేమపథకాలు, సర్వేల రిపోర్టుల్లో సిబ్బంది అలసత్వంపై పంచాయితీ కార్యదర్శులను బాధ్యులుగా చేయరాదని పంచాయితీ కార్యదర్శులను కూడ సచివాలయ సిబ్బందిగానే గుర్తించాలన్నారు. తమ మాతృశాఖ అదేశాల మేరకు గ్రామ పంచాయితీ పరిపాలన చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వెంకటరాముడు, బాలకృష్ణ, సుబ్బారావు, సుజాత,జ్యోతి, పిఎస్ గ్రేడ్ 5 పంచాయితీకార్యదర్శులు శ్రీకాంత్, లక్ష్మీదేవి, చంద్రనాయక్, చక్రిధర్‌లు పాల్గొన్నారు.

## 57వ గ్రంధాలయ వారోత్సవాలు

**నందవరం, నవంబర్ 15, ప్రభాతవార్త:** గ్రంధాలయ సంస్థ 57వ జాతీయ వారోత ్సవాల్లో భాగంగా 2వ రోజు పుస్తక విభాగంలో పుస్తక ప్రదర్శనను గ్రంధాలయాల శాఖ అధికారి వై శివ రామ ప్రసాద్ ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు తీర్చిదిద్దేది గ్రంధాలయాలేనని గ్రంధాలయాలకు వెళ్లెందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. నేటి విద్యార్థులు గ్రంధ పఠనంపై దృష్టిసారిస్తే అద్భుతమైన విజయాలు సాధించవచ్చన్నారు. పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు సీనియర్స్ విభాగంలో పర్యావరణం, జూనియర్స్ విభాగంలో మీకు నచ్చిన జాతీయ నాయకులలో ఒకరు అనే అంశాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించగా 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పక్కదారి పడుతున్న నిత్యావసర సరుకులు

**పత్తికొండ,నవంబరు 15,ప్రభాతవార్త**

పట్టణంలోని చక్రాల రోడ్డులో ఉన్న గురుకుల బాలికల పాఠశాలలో నిత్యావసర వస్తువలు పక్కదారి పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్,వార్డెన్ నిర్లక్ష్యం కారణంగా నిత్యావసర సరుకులు బయటకు వెళుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు నిత్యావసర సరుకులు అందిస్తుంటే ఇలా పక్కదారి పట్టడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులకు కూడా సరైన మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారో లేదోనని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గురుకుల పాఠశాలలో నిత్యావసర సరుకులను పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు,ప్రజలు,ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

## పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలి

**పత్తికొండ,నవంబరు 15,ప్రభాతవార్త :** పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సిపిఐ నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోయనగర్,రామకృష్ణరెడ్డి నగర్ ప్రాంతాల్లో మహిళలు,ప్రజలతో నాయకులు మాట్లాడారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల పక్కా ఇల్లు నిర్మాణ సాధనకై ఈ నెల 18వ తేదీన సిపిఐ ఆద్వర్యంలో సచివాలయాలకు అర్జీలు ఇవ్వడానికి తరలిరావాలని మహిళలకు పిలుపునిచ్చారు.

## ఓంకారంలో వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**బండిఆత్మకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:**



మండలంలోని అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీగంగా ఉమా సమేత శ్రీఓంకారసిద్దేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీకపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ముందుగా అర్చకులు గర్భగుడిలో ఉన్న శివలింగానికి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకపౌర్ణమి కావడంతో భక్తులు వేకువజాము నుంచే కోనేటిలో స్నానాలు అచరించి శ్రీగంగా ఉమా ఓంకారసిద్దేశ్వరస్వామి వారిని దర్శించుకొని కాయకర్పూలతో తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులు దీపోత ్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారుల నృత్యప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్తీకమాసం సందర ్భంగా ఓంకార క్షే త్రంతో పాటు కృష్ణానంది, శివనంది ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బదులు లేకుండా ఆలయ అధికారి నాగప్రసాద్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

## రాష్ట్రస్థాయి క్రీడాకారిణికు ఆర్థిక సహాయం

**గోనెగండ్ల నవంబరు 15 ప్రభాతవార్త**

అండర్ 19 వెయిట్ లిఫ్టింగ్‌లో రాష్ట్రస్థాయికి గోనెగండ్లలోని కస్తూరిబా పాఠశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ చదువుతున్న లావణ్య ఎంపికైంది. ఈ నెలలో కృష్ణా జిల్లా గుడివాడలో అ ండర్ 19 రాష్ట్రస్థాయి క్రీడలు జరగనున్నాయి. అక్కడికి వెళ్లెందుకు లావణ్యకు డబ్బులు లేక పోవడంతో ఇబ్బంది పడింది. ఈ విషయం తెలుసుకున్న 2003-04 పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు లావణ్య పోటీలకు వెళ్లెందుకుగాను ,దారి ఖర్చులకు మరియు షూస్ కోసం రూ.5వేలు విరాళంగా గురువారం రాత్రి అందజేశారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు బేతాళ ఉస్సేన్,ఏకవీర శేఖర్,రఫి.షఫి,రఫి మాట్లాడుతూ క్రీడలలో లావణ్య రానించి గోనెగండ్లకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలి

**కొత్తపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** 18 సంవత ్సరాలు నిండి ఓటుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని బిఎల్ఓలకు తహశీల్దార్ ఉమా రాణి సూచించారు. ఆమె శుక్రవారం బిఎల్ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 23, 24న నిర్వహించే ఓటు నమోదు ప్రత్యేక శిబిరాల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. అర్జీదారుల నుంచి పూర్తి వివరాలు తప్పులు లేకుండా చూసేందుకు ధరఖాస్తు ఫారాలు సేకరించే విధానాలు వివరించారు. అదేవిధంగా ఓటరుకార్డులో తప్పులు ఒప్పులు మార్పులు చేర్పులు ఉంటే సరిచేసుకునేవారిని కూడ గుర్తించి వారి నుంచి ధరఖాస్తులు పొందాలని సూచించారు. ప్రతి బిఎల్ఓ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆమె అన్నారు.

## అంగరంగ వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**:- లక్ష దీపాలు వెలిగించిన మహిళలు,భక్తులు**

**ఆదోని,నవంబరు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైచిగేరి క్రాస్ రోడ్డు వద్దనున్న సాయిబాబా దేవాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం సాయిబాబాకు పాలాభిషేకం,మహామంగళారతి తదితర పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం సాయిబాబాకు హారతి,సాయంత్రం అశేష భక్తజనం మధ్య లక్షదీపోత్సవ కార్యక్రమం జరిగింది. లక్ష దీపోత్సవంలో మహిళలు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంతో ఉత్సాహంగా దీపాలు వెలిగించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## క్లీన్ అండ్ గ్రీన్ బనగానపల్లెకు సహకరించాలి

**- బీసీ ఇందిరమ్మ**

**బనగానపల్లె, నవంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎస్వీ జూనియర్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో పర్యావరణానికి జరిగే అనార్థలను విద్యార్థులకు వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ బనగానపల్లె కోసం ప్రతిఒక్కరు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, ప్లాస్టిక్ గ్లాస్‌లు, ఇతర ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పేపర్, జ్యూట్, క్లాత్ బ్యాగ్‌లను వాడాలని తెలిపారు. అలాగే పచ్చని చెట్లను విరివిగా పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం ఐ.వి.పక్కీర్‌రెడ్డి, మునిస్వామిరెడ్డి, బీసీ అభిమానులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా జనసేన నాయకుడు

**కర్నూలు విద్య, నవంబర్ 15, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం గురువారం ప్రకటించిన పలు డైరెక్టర్ల నియామక జాబితాలో కర్నూలు జిల్లా నుండి జనసేనకు స్థానం దక్కింది. వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాణ్యం నియోజకవర్గానికి చెందిన తోళ్ళ మంజునాథ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీనికి వారు హార్షం వ్యక్తం చేస్తు జనసేన పార్టీ తన సేవలను గుర్తించి బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందున డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు. జనసేనపార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబుకు మంజు నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిద నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కర్నూలు నగరంలో స్థానిక బిర్లా కాంపౌండ్ జనసేన కార్యాలయంలో మంజునాథ్‌కు పుష్పగుచ్చం అందించి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పిబివి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణ సమితి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కర్నూలు అర్బన్, నవంబర్ 15, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అన్నదానాలకు వృద్దులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె బలరాం మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఎంతో మంది పేదలు, వృద్దులు అన్నదానాలకు రైల్వేస్టేషన్ దగ్గర పరిసర ప్రాంతాలలో ఉన్నవారికి మా సమితి ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాల ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేవారు మా సమితి సంఘ సంస్కర్త లొద్దిపల్లె ఉశేనయ్య కలిస్తే ఇంకా చాల మంది పేదలకు కడుపు నింపే భాగ్యం కలుగుతుందని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలనికి ప్రజా పరిరక్షణ సమితి తన వంతు కృషిచేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో లొద్దిపల్లే ఉశేనయ్య, పిపిఎస్ నగర్ నాయకులు సూర్యప్రదీప్, సంజన్న, సుధాకర్, అంజనేయుడు, శివమణి పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**వెల్దుర్తి,నవంబర్15,ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిఎల్‌పిఓ లక్ష్మీ మేజర్ గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో కొందరు లోకాయుక్తలో పలు సమస్యలపై ఫిర్యాదు చేశారన్నారు.ఈ ఫిర్యాదులపై విచారణకై తాను వచ్చానన్నారు.అప్పుడు పనిచేసిన ఇఓఆర్డీ నరసింహులు,ఇఓ నాగేశ్వరరావు,జూనియర్ అసిస్టెంట్ రామాంజనేయులుతో ఆమె మాట్లాడారు.వెల్దుర్తి గ్రామపంచాయతీ ఇఓ సెలవులో ఉన్నందున ఇంచార్జ్ ఇఓగా ఇఓఆర్డీ రవికిశోర్‌ను నియమించామన్నారు.వెల్దుర్తి గ్రామపంచాయతీకి సంబంధించిన పలు ప్రజల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం అలవడుతుంది..

**- హెచ్ఎం లక్ష్మినారాయణ**

**ఆదోనిలీగల్, నవంబర్15, ప్రభాతవార్త;** గ్రంథాలయాల్లో దొరికే పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానం అలవడుతుందని హెచ్ఎం లక్ష్మినారాయణ, గ్రంథాలయ అధికారిణి సుజాత అన్నారు. ఈ మేరకు శుక్రవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజూ గ్రంథాలయ అధికారిణి సుజాత ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి నారాయణపురం ఎంపీయూపీ స్కూల్ హెచ్ఎం లక్ష్మినారాయణ, వివేకానంద పాఠశాల ఉపాధ్యాయులు సోఫియాఅఫ్రీన్, హనుమంతు, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు శారమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక స్థానంలో నేడు సెల్‌ఫోన్ హస్తభూషణం అయ్యిందన్నారు. పుస్తకాలు పఠనం వల్ల జ్ఞానం పెరుగుతుందన్నారు. పుస్తకాలు బాగా చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, గ్రంథాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ దేవేంద్ర, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిహెచ్‌సి అభివృద్ధికి సహాకరిస్తాం

**వెల్దుర్తి,నవంబర్15,ప్రభాతవార్త**

పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు సిహెచ్‌సి అభివృద్ధికి సహాకరిస్తామని సిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.స్థానిక సిహెచ్‌సిలో సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డితో కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డిపల్లి లక్ష్మిరెడ్డి,ఇ.యల్.తిరుమలేష్‌గౌడ్,బాబ్జిలు సమావేశమయ్యారు.ఆసుపత్రిలో మౌలికవసతుల కల్పనపై చర్చించారు.ఏమైనా సమస్యలుంటే తమకు తెలపాలని కమిటీ సభ్యులు వైద్యులను కోరారు.ఈ కార్యక్రమంలో వైదు ్యలు రంగస్వామి,సాహిత్య జయరాం,జూనియర్ అసిస్టెంట్ రమ్య,పత్తికొండ నియోజకవర్గ నాయిబ్రహ్మణ నాయకులు వి.లక్ష్మినాథ్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు దిగుతామన్న 108 అంబులెన్స్ ఉద్యోగులు

**వెల్దుర్తి,నవంబర్15,ప్రభాతవార్త**

ఏపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు ఈనెల 25నుంచి సమ్మెకు వెళ్తున్నామని సమ్మె నోటీసును మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మకు శుక్రవారం వెల్దుర్తి 108 అంబులెన్స్ పైలెట్‌లు ఉస్మాన్,యూనస్,ఇఎంటిలు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను రాష్ట్ర ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖలోని ఉదో ్యగులుగా గుర్తించి 108 సర్వీసును నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతున్నామన్నారు.జిఓఎంఎస్ నెం.49ను అమలు పునరుద్దరించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లింపులు చేయాలన్నారు.సర్వీస్‌లో విధులు నిర్వహిస్తూ సహాజమరణం పొందిన ఉద్యోగి కుటుంబంకు ప్రభుత్వం నుంచి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరుతున్నామన్నారు.వెల్దుర్తి 108 అంబులెన్స్ పైలెట్‌లు ఉస్మాన్,యూనస్,ఇఎంటిలు షేక్.ఖాదర్‌బాష,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి మాలాధారణ స్వీకరణ ప్రారంభం

**బనగానపల్లె, నవంబర్15, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం నుండి డిసెంబర్ 26వ తేది వరకు భక్తులు అమ్మవారి మండల దీక్ష మాలాధారణ స్వీకరించవచ్చని ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శు క్రవారం ఉదయం నుండే అమ్మవారికి నిత్య పూజ కైకర్యాలు నిర్వహించామన్నారు. అనంతరం ఆలయ వేదపండితులు, అర్చకులచే భక్తులతో విశేష పూజలు చేయించి భక్తులకు మాలాధారణ మండల దీక్ష ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో సుమారు 300 మంది భక్తులు దీక్షలు స్వీకరించారన్నారు. తదనంతరం పౌర్ణమి సందర్భంగా చండీహోమం వైభవంగా నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం అమ్మవారికి పల్లకిసేవ, సహస్రదీపాలంకరణ, ఊయలసేవ అంగరంగ వైభవంగా, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించామన్నారు. ఆయా కార్యక్రమంలో ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు భక్తులకు ఎటువంటి ఇబ్బందు కలగకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులను కించపరిచడం తగదు

**ప్యాపిలి నవంబరు15(ప్రభాతవార్త):**

సచివాలయాలలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శులను కించపరిచే విధంగా జిల్లా కలెక్టరు వ్యాఖ్యలు చేయడం తగదని పంచాయితీ కార్యదర్శులు అన్నారు. పంచాయితీ కార్యదర్శులను కించపరిచే విధంగా కలెక్టరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం ఎమ్పీడివోకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు డిడివోలుగా ఉంటూ సచివాలయ సిబ్బంది ఒక మంచి పని చేయడానికి వెళ్ళితే మరో పని అప్పగించి పెత్తనం చెలాయిస్తున్నారని కలెక్టరు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పంచాయితీ కార్యదర్శులుగా ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధి పనులు, సర్వేలు, అవగాహన సదుస్సులు, సమావేశాలను ఉద్యోగులతో సమన్వయంతో అన్ని పనులు చేస్తున్నామని తెలిపారు. సచివాలయ సిబ్బందితో తమ మాతృశాఖకు సంబంధించి, తమ వ్యక్తిగత పనులు చేయించడం లేదన్నారు. సకాలంలో పనులు చేయించడం కోసం సచివాలయ కన్వీనర్‌గా ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వ్యవహరించడం జరుగుతుందే తప్ప తాము ఎవ్వరిపై అజామాయిషి చేయడం లేదని స ్పష్టం చేశారు. తమను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను కలెక్టరు ఉపసంహరించుకోవాలని, కలెక్టరుపై ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి పిర్యాదు చేస్తామన్నారు. సచివాలయంలో పని చేసే పది మంది ఉద్యోగులలో తాము ఒకరమని, కేటాయించిన క్లస్టరు పరిధిలోని సర్వేలకు మాత్రమే తాము బాద్యులమని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బయోమెట్రిక్ హాజరు ఆధారంగా సచివాలయ సిబ్బందికి జీతం చెల్లించడమే తమ బాధ్యతని తెలిపారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తమ క్లస్టర్ పరిధిలో నిర్వహించే ప్రభుత్వ సర్వేలకు బాద్యున్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి నామం..భక్తులకు పరమార్థం..

**:-ఘనంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం..**

**కోసిగి, నవంబరు 15, ప్రభాతవార్త :** కార్తీకపౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శుక్రవారం మందిర వార్షికోత్సవపు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి రుత్విక్ రమేష్, సాయిసేవక్ వై.పాండురంగ ఆధ్వర్యంలో బాబా విగ్రహానికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజు కావడంతో భక్తులు విశేష పూజలను నిర్వహించారు. అనంతరం సాయి రుత్విక్ మాట్లాడుతూ శ్రీ సాయి దీపోత్సవం బాబా భక్తులకు సదావకాశమని, ఇందులో పాల్గొను వారికి శుభాలు కలుగుతాయన్నారు. సాయి దీపోత్సవము సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమమునకు కుల, మత, తారతమ్యాలు, పేద, గొప్ప తేడాలు లేకుండా అందరు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. మద్యాహ్నం సాయిబాబా వారి ఉచిత సామూహిక సాయి సత్యవ్రతములు, సాయి స్తోత్రం నిత్య ప్రార్థన పఠనం చేయించారు. అంతేకాక భక్తులందరూ ఉచితంగా దీపాలు వెలిగించవచ్చునని, సాయంత్రం 4 గంటలకు సాయిబాబా భక్తి గీతాలు, 6 గంటలకు సాయి దీపోత్సవం నిర్వహించారు. ముఖ్యంగా బాబా పాలరాతి విగ్రహ ప్రతిష్టత వద్ద కలశాలతో ప్రత్యేక హారతులను ఇచ్చారు. భక్తులు సాయిబాబాకు జయ, జయ ధ్వనులు పలుకుచుండగా సాయిపురోహితులు పూజలను చేసి ప్రసాదాలను అందించారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహకులు చేపట్టారు. అనంతరం సాయిబాబా చిత్ర పటంతో పుర వీదుల గుండా భక్తి శ్రద్దలతో ఊరేగింపు కొనసాగించారు.. ఈ సందర్భంగా సాయి భక్తులు పల్లకిలో సాయిబాబాను మోస్తూ నృత్య ప్రదర్శన చేసారు..

## అక్రమ మద్యం బాటిల్స్ తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

**కోవెలకుంట్ల ,నవంబరు 15,ప్రభాతవార్త**



పట్టణంలోని బస్టాండు వద్ద అక్రమంగా మద్యం బాటిల్స్ తరలిస్తుండా వ్యక్తిని పట్టుకుని అరెస్టు చేశామని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు.మండల పరిదిలోని కంపమల్ల గ్రామానికి చెందిన పుల్లారెడ్డి అనేవ్యక్తి21మద్యం బాటిల్స్‌లను తరలిస్తుండగా అందిన సమాచారము మేరకు అతనిని పట్టుకుని అరెస్టు చేసి బాటిల ్సను స్వాదీనము చేసుకున్నట్లు చెప్పారు.

## సాధికారతపై అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు,నవంబర్ 15ప్రభాతవార్త:**

స్థానిక పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో సీఈఓ తిరుమల రెడ్డి అధ్యక్షతన మహిళ సాధికారతపై అవగాహన సదస్సు కార్యక్రమాని శుక్రవారం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యతిథులుగా సిడిపిఓ సఫారినోసబేగం, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ లిగల్ ప్రొబెషన్ అధికారి శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ సుధావతి, సిఆర్పిఎఫ్ జిల్లా కన్వీనర్ ఇ లింగన్నలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆడపిల్లకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా మహిళా శిశు సంక్షేమం కృషి చేస్తుందని కళాశాల మహిళా విద్యార్థులకు గుర్తుచేశారు. సమాజంలో బాల్యవివాహాలు వరకట్నం, గృహహింస, పుట్టిన పసిగ్గునుండి వృద్యవ్య మహిళ వరకు లైగింక దాడులు, మహిళా కిడ్నాప్ప లాంటి అరాచకాల మధ్య ప్రతి మహిళ నలిగిపోతుందని వీటిని ఎదుర్కోవడానికి రాజ్యాంగం కల్పించిన వివిధ రకాలైన మహిళా చట్టాల ద్వారా రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలయజేశారు. ప్రతి మహిళ వివిధ అరాచక దాడుల నుండి తన్నుకు తాను కాపాడుకోవడానికి 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమాజంలో ప్రతి మహిళ బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో ముందుకెళ్లాలిని మహిళకు విద్య ద్వారానే ధైర్యం, జ్ఞానము, మంచి ప్రవర్తన అలవడుతుందని విద్య పట్ల ప్రతి విద్యార్థి దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రామనికి అతిదులగా పాల్గొన్న వారికి చిరుసన్మానంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, కల్చరల్ ప్రోగ్రామ్ ఇన్చార్జి విజయ్‌కుమార్, అధ్యాపకులు పాలరాజ్, గోరంట్ల, నందిని, అన్నపూర్ణ,శృతిప్రియా, సంధ్య,ఈరేశ్వరిలతో పాటు కళాశాల మహిళా విద్యార్థులు పాల్గొన్నారు.

## 40రోజుల దీక్షలతో మనుషుల్లో మార్పు వస్తుంది

**కోవెలకుంట్ల, నవంబరు 15,ప్రభాతవార్త**

అయ్య దీక్ష మాలాదరణ వేయడము వల్ల మనుషుల్లో మార్పు వస్తుందని అయ్యప్ప గురు స్వామి అయిన మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో ఏటా దాదాపు 300మందికి పైగా అయ్యప్ప మాలాదారణ వేస్తారని చెప్పారు. వీరంత స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ద్యానము చేస్తు అక్కడ బిక్ష కూడా చేస్తారని చెప్పారు. ఈ 40 రోజుల దీక్షలో మ గలదారణ చేసిన ప్రతి స్వామిలో మార్పు సంభవిస్తుందని చెప్పారు.కార్తీక పౌర్ణమ్రిని పురస్కరించుకుని స్థానిక దేవాలయంలో పూజలు అనంతనరము బిక్ష ఏర్పాటు చేశామని చెప్పారు.

## విద్యార్థిదశలో పుస్తపఠనము ఎంతో మేలు



**కోవెలకుంట్ల, నవంబరు 15,ప్రభాతవార్త :** విద్యార్థి దశలో పుస్తకాలు చదువడము చాలా మంచిదని గ్రందాలయ అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. గ్రందాలయల 52 వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారము గ్రందాలయలంఓ వివిదల రకాలైన పుస్తకాలను ఏర్పాటు చేశారు. వాటిని విద్యార్థులు చదువడము చోటుచేసుకుంది. ఈసందర్భముగా గ్రందాలయల అదికారి తిమ్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠన చాలా మంచిదని అందుకే గ్రందాలయంలో విద్యార్థులకు అవసరమైన వివిద రకాల పుస్తకాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

**ఎమ్మిగనూరు,నవంబర్ 15ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు పట్టణంలోని గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాని గ్రంథాలయ ఇన్‌చార్జి హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పటుచేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పుస్తక పఠనకు హాజరై వారు ఎంచుకోన్న పుస్తకాని పఠించి తోటి విద్యారుథినులతో తమ పుస్త అనుభవాలు చేప్పుకోవడం జరిగింది, అదేవిధంగా కళాశాల ఉపాధ్యాయులు హరికుమార్ పాల్గొన్నారు. విద్యార్థులకు పలు సూచనలు తెలిపి గ్రాంధాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉంటాయని వాటిని మనము సద్వినియోగం చేసుకోంటే జివితం బాగు ఉంటుదన్నారు. గ్రంథాలయ వారోత్సవాలో భాగంగా విద్యార్థులు రావడం ఎంతో సంతోష దగ్గ విషయమని హరిక్రిష్ట తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గా భోగేశ్వరస్వామి కళ్యాణం వేడుకలు....

**- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ఎస్ఐ నాగార్జునరెడ్డి**

**గడివేముల, నవంబర్15, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల సమీపంలోని ఏరకనుమ కొండల్లో స్వయంభూగా వెలిసి భక్తులకు భోగభాగ్యాలయనిచ్చే భోగేశ్వరస్వామిగా విరజిల్లుతున్న దుర్గా భోగేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం స్థానిక కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాట్‌కు గణపతిపూజ, పుణ్యావాచనము, స్వామివారి కళ్యాణోత్సవం చేపట్టారు. స్వామివారి తరపున కానాల విజయశేఖర్‌రెడ్డి, శైలజమ్మ దంపతులు, అమ్మవారి తరపున గుండ్ల నగేష్‌యాదవ్ దంపతులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంగటనలు జరగకుండా గడివేముల ఎస్ సి.సి.నాగార్జునరెడ్డి స్వయంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఆర్యవైశ్య సంఘం అన్న సత్రం, కాశిరెడ్డినాయన అన్న సత్రంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఎస్ఐ నాగార్జునరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎల్.రామానుజన్, ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, అర్చకులు గిరిదర్శర్మ, ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత అంగన్‌వాడీ భవనం నిర్మించండి

**హోళగుంద, నవంబర్15, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలో 4వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలం చెత్తాచెదారంతో నిండిపోయి దోమలు, విషపురుగులు చేరి సమస్యగా మారిందన్నారు. ఈ ప్రభుత్వ స్థలం 9సెంట్లలో శాశ్వత అంగన్‌వాడీ భవనం, ప్రాథమిక పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలని మండల అభివృద్ధి అధికారి, డిప్యూటీ తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఖాళీ స్థలంలో చెత్తాచెదారంతో నిండిపోవడంతో కాలనీవాసులు, చిన్నపిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కాలనీలో ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే 4వ వార్డు నందు గర్భిణీ స్త్రీలు, బాలింతలు అదే విధంగా అంగన్‌వాడీకి వచ్చే చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాల్గవ కార్డు కాలనీవాసులు అబ్దుల్ ఖాదర్, తాహెర్, సీబీఎన్ ఆర్మీ తేదేపా యువనాయకుడు మోయిన్, చాంద్‌బాషా, సద్దాం, వాహీద్, ఉజేర్, ఉజేఫా, అబ్దుల్ ఖలీద్, నూరుల్లా, మహమ్మద్ గౌస్, జుబేర్, మాతిన్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మాకొట్టిన.. వైద్యాదికారి

**- వైద్యాధికారులతో చర్చిస్తున్న ఎంపీపీ**



**చాగలమ ర్రి, నవంబర్ 15, ప్రభాతవార్త:** చాగలమ ర్రి పట్టణంలోని 24 గంటల ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారి ఆంజలి శుక్రవారం విదులకు గైర్హాజరు కావడంతో ఎంపీపీ వీరభద్రుడు అగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఎంపీపీ వైద్యశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, వైద్యాధికారి ఆంజలి గురించి మరో వైద్యుడు ఇమ్రాన్, సిబ్బందిని వివరాలు అడగ్గా రెండు రోజుల నుంచి విధులకు హాజరుకావడం లేదని రికార్డులు తన వద్దనే ఉంచుకున్నారని తెలిపారు. వైద్యాధికారి సెలవు పెట్టారా లేదా అనే విషయం మరో వైద్యుడికి, సిబ్బందికి తెలియకపోవడం, అటెండెన్స్ మూమెంట్స్ రిజిష్టర్ తనవద్దనే ఉంచుకోవడం గమనార్హం. ఈసందర ్భగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారి ఆంజలి పనితీరుపై ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే జిల్లాఉన్నతాధికారుల బృందం వైద్యురాలు ఆంజలిపై నాలుగుసార్లు విచారణ చేసినప్పటికి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అన్నారు. వైద్యశాలలో పచ్చని చెట్లను నరికి సొమ్ముచేసుకోవడం వైద్యశాల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.40 వేల నిధులను స్వాహా చేసిన విషయం కూడ విచారణ చేశారన్నారు. కమిటీ సభ ్యుల తీర్మాణం లేకుండా నిధులు వాడరాదని సూచించినా వైద్యాధికారి ఆంజలి తిరిగి ఎలాంటి అనుమతులు లేకుండా మరో రూ.20 వేల సొమ్మును వాడుకోవడం జరిగిందన్నారు. వైద్యాధికారి విషయంపై డిఎంహెచ్ఓ ఫోన్‌లో చేయగా స్పందించలేదని జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఏవరికి ఫోన్ చేసినా సెలవులో ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఈవైద్యురాలిపై త్వరలో జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్తామని ప్రభుత్వాసుపత్రిలో స్త్రీలు వైద్యం కోసం ఎక్కువ వస్తున్నారని లేడి డాక్టర్ లేకపోవడంతో ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ స ్పందించి తరచు విధులకు గైర్హాజరవుతున్న వైదు ్యరాలు అంజిలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సీపీఎం సీనియర్ నాయకుల డిమాండ్**

**హాలహర్వి, నవంబర్15, ప్రభాతవార్త;** సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామలను అమలు చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన హాలహరివ్లఓ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు నారాయణస్వామి, మండల నాయకులు కృష్ణమూర్తిలు మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజావ్యతిరేక విదానాలపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరుఉ పాల్గొన్నారు.

# బలిజ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

**– ముఖ ్య అతిథిగా హాజరుకావాలని మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆహ్వానించిన బలిజ సంఘీయులు**

**బనగానపల్లెరూరల్, నవంబర్15, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఈనెల 24వ తేదిన శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మండలస్థాయి కార్తీక వనభోజన కార్యక్రమాన్ని ఆదివారం కాశయ్యతోటలో నిర్వహించనున్నారు. ఈ వనభోజన మహోత్స వానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ టెలికాం అడ్వయిజరీ మెంబర్, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని బలిజ సంఘీయులు శుక్రవారం కోరారు. అనంతరం బీసీ రాజారెడ్డిని శాలువతో సత్కరించి తప్పనిసరిగా ఈ వనభోజన కార ్యక్రమంలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ వనభోజన కార ్యక్రమానికి హాజరవుతానని బీసీ రాజారెడ్డి బలిజ సంఘీయులకు హామీ ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో బలిజ సంఘీయులు పాల్గొన్నారు.

# ఘనంగా డయాబెటిక్ డే సదస్సు

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 15, ప్రభాతవార్త:** స్థానిక కొత్తబస్టాండ్ నందు గల జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ డయాబెటిక్ డేని పురస్కరించుకొని డయాబెటిక్ డే పై ప్రత్యే ్యక సదసు ్స నిర్వహించారు. కార్యక్రమంలో జెమ్‌కేర్ కామినేని హాస ్పటల్ ఎండి సిఈఓ దయాబెటాలజిస్టు, జనరల్ ఫిజిషియన్ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ 50 సంవత ్సరాల తరువాత వచ్చే మధుమేహం ఇప్పుడు జీవనశైలి ఆహారపు అలవాట్లు శారీరక శ్రమ లేకపోవడం తదితర కారణాల వల్ల 20 నుండి 30 సంవత ్సరాల వారికి కూడ వస్తుందన్నారు. మధుమేహంపై ప్రజలకు అవగాహన పెంచేందుకు అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య 2006 నుంచి వరల్డ్ డయాబెటిక్ డేను నిర్వహిస్తుందన్నారు. 1972లో సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ ఇన్సు లిన్ కనిపెట్టడంతో ఆయన పుట్టినరోజు నవంబర్ 14ను వరల్డ్ డయాబెటిక్‌ని జరుపుకుంటారని తెలిపారు. ఈసందర్భంగా తమ ఆసుపత్రి వారు డయాబెటిక్ హెల్త్ చెకప్ ప్యాకేజి విడుదల చేయడం జరుగుతుందన్నారు. కేవలం 499లకే తినక ముందు, తినిన తరువాత బ్లడ్ షుగర్ టెస్టు కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ హెచ్‌బి ఏ వన్ సి, లిపిడ్ ప్రొఫైల్, సీరం క్రియాటిన్, జనరల్ ఫిజిషియన్ దయాబెటిక్ కన్స ల్టేషన్‌లు అందిస్తున్నామన్నారు. ప్యాకేజి నవంబర్ 14 నుంచి 13 డిసెంబర్ 2024 వరకు ఉంటుందన్నారు. ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార ్యక్రమంలో హాస్పిటల్ సిఈఓ డా.చంద్రశేఖర్, హాస్పిటల్స్ డైరెక్టర్స్ డా.మురళీకృష్ణ, డా.రవిబాబు, డా.రాఘవేంద్ర, మెడికల్ సూపరింటెండెంట్ డా.రాంమోహన్, హాస్పిటల్ సిఓఓ గణేష్, అపరేషన్ హెడ్ నదీమ్, ఏజిఎం డా.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యోగా వైద్యశిబిరానికి విశేష స్పందన

**ఆళ్లగడ్డ, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ ్డ పట్టణంలోని మున్సి పల్ కార్యాలయ అవరణలో శుక్రవారం డా.వెంకటసుబ్బారెడ్డి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మున్సి పల్ పారిశుద్ధ్యకార్మికులకు, సిబ్బందికి వైద్యనిపుణులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈసందర్భంగా ప్రముఖ కంటి వైద్యనిపుణురాలు డా.చంద్రిక మాట్లాడుతూ ఈశిబిరంలో కంటి వ్యాధులు, ఆర్థో, దయాబెటిక్, జనరల్ మెడిసిన్‌కు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించి వైద్యం అందించామన్నారు. పారిశుద్ధ్య కార్మికులు వారి విధుల్లో ఎన్నో ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటారని అనారోగ్యసమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్యం చేసి మందులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్థోఫెడిక్ వైద్యనిపుణులు డా.టిఎన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్థోవ్యాధుల పట్ల రోగులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కీళ్ళనొప్పులు, కీళ్ళవాతంతో బాధపడేవారు ప్రారంభ దశలోనే ట్రీట్‌మెంట్ పొందడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ ్చన్నారు. ఈవైద్యశిబిరంలో దయాబెటిక్ వైద్యనిపుణులు డా.యశ్వంత్‌రెడ్డి, ఫార్మసిస్టు మదుసూధన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కొత్తపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రతిఒక్కరు కృషిచేయాలని ఎంపీడిఓ మేరీ, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కిచ్చన్నగారి కుసుమలతలు అన్నారు. శుక్ర వారం ఎంపీడిఓ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, సర్పంచ్‌లు, ఎంపీటిసిలు, సచివాలయ సిబ్బంది, విఆరో ్వలు, పంచాయితీ కార్యదర్శులకు గ్రామాల అభివృద్ధి ప్రణాళికపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్ల అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులైన తాగునీరు, పారిశుద్ధ్యం, హార్టికల్చర్, గృహనిర్మాణాలు, రైతులకు కావాల్సి న అనుమతులు వంటి వాటినిని ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు గ్రామాల అభివృద్ధికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

# రుద్రవరంలో ఇంటింటి క్యాన్సర్ సర్వే

**పాములపాడు, నవంబర్ 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో వైద్యసిబ్బంది శుక్రవారం క్యాన్సర్‌పై ఇంటింటి సర్వే నిర్వహించారు. పాములపాడు ప్రాథమిక వైద్యకేంద్రం వైద్యాధికారుల అదేశాల మేరకు ఎంఎల్‌హెచ్‌పి మమత, ఎఎన్ఎం దొరకమ్మ, ఆశా వర్కర్లు, పకడ్భందిగా ఇంటింటి సర్వే చేపట్టారు. 18 సంవత్సరాల నుండి మహిళలు, పురుషులకు తప్పనిసరిగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ముందుగా నిర్ధారించుకుంటే నివారణకు సులభంగా ఉంటుందని తెలిపారు. అన్ని రకాల పరీక్షలు తప్పకుండా సర్వేలో నమోదు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్‌పై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, సుధారాణిలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల అభ్యున్నతి కోసం నూతన బోరు నిర్మాణం

**బనగానపల్లెరూరల్, నవంబర్15, ప్రభాతవార్త:** మిట్టపల్లె గ్రామంలోని ప్రజల అభ్యున్నతి కోసం నూతన బోరు నిర్మాణం చేపట్టినట్లు కాపులపల్లె సర్పంచ్ ఎడమకంటి తులసిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మిట్టపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడడంతో శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మురియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ కాలనీ నందు నూతన బోరు నిర్మాణం చేపట్టగా అక్కడ నీళ్లు సమృద్ధిగా పడ్డాయని ఆయన తెలియజేశారు. అలాగే కొత్తనీటి టా ్యంకును ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వడిశల రామసుబ్బారెడ్డి, గుండం హరికృష్ణారెడ్డి, లోకేశ్వరరెడ్డి, హిమావులు లాజర్, ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 15, ప్రభాతవార్త:** ఈనెల 16,17,18 తేదిల్లో కాకినాడ జిల్లాలో అండర్-19 బాల బాలికల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి హర్షవర్ధన్ తెలిపారు. ఈపోటీల్లో కర్నూలుకు మొదటి లేదా రెండో స్థానాలను కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ అధ్యాపకులు రియాజ్ మరియు కోచ్ మాదవ్, బాలికల మేనేజర్ జ్యోతిలు పాల్గొన్నారు.

# రబీ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి శివశంకర్**

**హాలహర్వి, నవంబర్15, ప్రభాతవార్త;** రబీ సీజన్‌లో పంటలను సాగుచేసిన రైతులు తప్పనిసరిగా పంటలకు ఇన్సూ రెన్స్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి శివశంకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గూళ్యం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. పంట పొలాల్లో ఆయన పర్యటించి రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. పంటలకు చీడపీడ తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్యంగా రైతులు ఖరీఫ్, రబీ సీజన్‌లో సాగుచేసిన పంటలను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న పంటలకే ఇన్సూ రెన్స్, పంట నష్టపరిహారం, ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. రబీ ఇన్సూ రెన్స్ నమోదు చేసుకోవడానికి ఈనెల 15వ తేద నుంచి ఆన్‌లైన్ ప్రారంభమవుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఇంద్రజ, గురుస్వామి, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా రెవెన్యూ అధికారిని కలిసిన రెడ్‌క్రాస్ నాయకులు

**నంద్యాల హాస్పటల్, నవొంబర్ 15,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా రెవెన్యూ అధికారిగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన డి.రాము నాయక్ ను ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటి నిర్వాహాకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగచ్చం అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటి జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరావు, కమిటీ సభ్యుడు ఉస్మాన్‌బాష డిఆర్ఓ తో రెడ్‌క్రాస్ భవిషత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు వివరించారు. దీంతో డిఆర్ఓ స్పందిస్తూ రెడ్‌క్రాస్ పటిష్టత కోసం సహాకరిస్తానని అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్‌క్రాస్ యూత్ రెడ్‌క్రాస్ అభివృద్దిలో భాగస్వామ్యం అవుతామని ఆయన తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలి

**:- ఎంపిడిఓ విశ్వమోహన్**

**తుగ్గలి,నవంబరు 15,ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ఆ గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపిడిఓ విశ్వమోహన్, ఈఓఆర్‌డి శ్రీహరిలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మండల,గ్రామైక్య సంఘం సభ్యులకు రెండవరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి,అధికారులు గ్రామాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకుని అభివృద్ధి చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే ముందు నుంచే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు దేవేంద్ర,నాగేంద్ర నాయక్,మనోహర్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,గ్రామైక్య సంఘం విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

**ఆదోని అర్బన్,నవంబరు 15,ప్రభాతవార్త**

పట్టణంలోని కోర్టు గుడిలో శుక్రవారం కార్తీక పౌర్ణమి,గౌరమ్మ పండుగను పురస్కరించుకుని గురుస్వామి బిచ్చల మోహన్‌స్వామి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి శివస్వామి స్వామి,శ్రీనివాసులు స్వామి,క్రిష్ణ స్వామిలు మాట్లాడుతూ గురుస్వామి బిచ్చల మోహన్‌స్వామి ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి నాడు గౌరీ పూజ నిర్వహించి అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గురుస్వామి ఆద్వర్యంలో అయ్యప్ప భక్తులు ప్రతిరోజు అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో పూజిస్తారన్నారు. ఇప్పటివరకు దాదాపు 43సార్లు అయ్యప్ప స్వామి మాల ధరించి స్వామి వారిని దర్శించుకున్న వ్యక్తి అని అలాగే అఖిల భారత అయ్యప్ప దర్శన ప్రచార సభ 'అయ్యప్ప పురస్కార్' అవార్డు కూడా అందుకున్నారని వారు తెలిపారు. అదేవిధంగా అయ్యప్ప స్వామికి అభిషేకాలు,అర్చనలు,సాయంత్రం సమయాన పడిపూజ,భజన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయరాం స్వామి,మణికంఠ,భాస్కర్ స్వామి,రాముస్వామి,తబల మోహన్‌స్వావి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం

**వెలు ్దర్తి,నవంబర్15,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ అన్నారు.స్థానిక గ్రంథాలయంలో 57వ గ్రంథాలయవారోత్స వాల్లో భాగంగా గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులు పుస్తక ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా సాయిప్రసాద్,హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోటీపరీక్షలకు సంబంధించి,ఇతిహాసాలు,పురాణాలు,సమాజంలో మహిళల సంరక్షణ,బాలల హక్కుల గురించి సైతం పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వి.యం.హరిసింహానాయుడు, లెక్చరర్,సినీనటుడు దివాన్‌వలి,మద్దిలేటి,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**వెల్దుర్తి,నవంబర్15,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో కార్తీకపౌర్ణమి వేడుకలు శుక్రవారం అశేషభక్త జనుల నడుమ వైభవంగా నిర్వహించారు.బ్రహ్మగుండంలో,సిద్ధనగట్టు సిద్దేశ్వరస్వామి ఆలయం, వెలు ్దర్తిలో పశులోని దేవాలయం,ఇలా అన్ని ఆలయాలు భక్తులతో నిండిపోయాయి.మహిళలు,నూతన వధూవరులు ఆలయాల ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించారు.స్వామి,అమ్మవార్లకు అభిషేకాలు చేశారు.భక్తులకు ఆయా ఆలయాల్లో దాతలు అన్నదానం ఏర్పాటుచేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతం

**కర్నూలు విద్య, నవంబర్ 15, ప్రభాతవార్త:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీరామ సత్యనారాయరణస్వామి వ్రతం మరియు కార్తీక దీపోత ్సవం మరియు జ్వాలాతోరణం శ్రీభరతమాత దేవాలయం నాగిరెడ్డి రెవిన్యూ కాలనీలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం సామూహికంగా ఉసిరి చెట్టుకింద శ్రీరామ నారాయణ వ్రతం జరిగింది. సాయంత్రం కార్తీకదీపం శివనామస్మరనం ద్వారా జ్వాలాతోరణం సామూహికంగా మంగళహారతితో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొడం జరిగింది.

# యురేనియం తవ్వకాల నిలిపివేయాలని అటవీశాఖ అధికారులకు అదేశాలు



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 15, ప్రభాతవార్త:** కప్పట్రాళ్ళ రిజర్వు ఫారెస్టులోని యురేనియం లభ్యత పరిశోధన కోసం బోర్ల తవ్వకాల ప్రతిపాదనలకు సంబంధించి అన్ని చర్యలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ఉన్నతాదికారులకు అదేశాలుజారీ చేసినట్లు జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు ఆటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఈనెల 14వ తేదిన ప్రిన్సి పల్ చీఫ్ కన్వర్వేటర్ అఫ్ ఫారెస్టుకు ఈమేరకు ఉత్తర్వులు జారీచేశారు. యురేనియం బోర్లు తవ్వకాల ప్రతిపాదనలకు సంబంధించి ఇకపై ఏ విధమైన చర్యలు తీసుకోవద్దని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**కొలిమిగుండ్ల, నవంబర్15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని లలిత సుందరేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయానికి వచ్చి అశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్స వం నిర్వహించి జ్వాల తోరణాన్ని వెలిగించారు. జ్వాలతోరణ కార్యక్రమానికి కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు, పేరం సత్యనారాయణరెడ్డి, డాక్టర్ మల్లికార్జునరెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, మేకల సూర్యనారాయణరెడ్డి, టి.వి.రాముడు, డాక్టర్ కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా ఒత్తులు వెలిగించారు. అదే విధంగా మండలంలోని నేలబెలుం శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయానికి శుక్రవారం ఉదయం సీఐ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల కోసం అర్జీల స్వీకరణ

**- సీపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్**

**బనగానపల్లె, నవంబర్15, ప్రభాతవార్త:** ఇంటి స్థలాల కోసం అర్జీలు స్వీకరించినట్లు భారత కమ్యూ ్యనిస్ట్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, మండల కార్యదర్శి సుబ్బారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పాతబస్టాండ్, ఈద్గానగర్ కాలనీల్లో ఇల్లులేని నిరుపేదలకు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్ల స్థలంతోపాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 18న సోమవారం సీపీఐ పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ కార్మిక సంఘాలతో గ్రామ వార్డు సచివాలయాల వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించి అర్జీలు అందిస్తున్నట్లు తెలిపారు. కావునా ఇల్లులేని పేదప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, నాగయ్య, ఉసేని, వెంగన్న, మహిళలు సుబ్బలక్ష్మమ్మ, చంద్రకళ, దేవి, సుబ్బమ్మ, లక్ష్మసాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కురువల అభివృద్ధి కి తమ వంతు సహారం అందించాలి

**-బీవీని సన్మానించిన కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ**

**గోనెగండ్ల నవంబరు 15 ప్రభాతవార్త :** కురువ కురుబల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని కురువ కురుబ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ కోరారు.శుక్రవారం విజయవాడలో అసెంబ్లీ ప్రాంగణం నందు బీవీ జయనాగేశ్వరరెడ్డిని కామకృష ్ణ కలిసి శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు.మిఠాయిని తినిపించారు.ఈ అవకాశం కల్పించిన బీవీ జయనాగేశ్వరరెడ్డికి విజయవాడలో కలసి కృతజ్ఞతలు తెలిపారు.వచ్చిన పదవికి న్యాయం చేసి ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తీసుకురావలని బీవీ కోరినట్లు రామకృష్ణ తెలిపారు.పార్టీ అభివృద్దికి కురువల అభివృద్దికి వంతు కృషి చేస్తానన్నారు.

# అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**- ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, నవంబర్ 15, ప్రభాతవార్త:** వెలుగోడు మండల వ్యాప్తంగా అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రధన పంటలైన వరి, మినుము కూరగాయల పంటల్లో రైతులు సస్యరక్షణ పోషకాల యాజమాన్యంతో పాటు మెలకువలు పాటిస్తే నష్టాన్ని నివారించుకోవచ్చని ఏవో పవన్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని వేల్పనూరులో క్షేత్రస్థాయిలో ఆయన పంటలను పరిశీలించారు. పంట కోత అనంతరం ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుఫాన్ ప్రభావితం తగ్గేంతవరకు ఏవరు పంటలు కోయరాదని, వర్షాలు తగ్గిన వెంటనే మురుగునీటిని బయటకు తీసివేసి మొక్కలు త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 20 కిలోల యూరియా వేసుకోవాలి. కోతకు వచ్చిన నేలవారిన వరి పంటను జడలు కట్టుకోవాలని రైతులకు సూచించారు. వర్షాల అనంతరం నెలకొనే వాతావరణ పరిస్థితుల కారణంగా వివిధ పంటల్లో కాండం తొలుచేపురుగుల ఉధృతి పెరిగి పంటలకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ఎప్పటిక కప్పుడు పంటను పరిశీలిస్తు అవసరమగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో పాటు అంజిత్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది మహేంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జైభీమ్ ఎమ్మార్పీఎస్ బైచిగేరి నూతన కమిటీ ఎన్నిక

**ఆదోని,నవంబరు 15,ప్రభాతవార్త**

జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇంచార్ ్జ మాదాసుల రాజబాబు మాదిగ ఆద్వర్యంలో శుక్రవారం మండలంలోని బైచిగేరి జైభీమ్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జైభీమ్ ఎమ్మార్పీఎస్ గ్రామ గౌరవ అధ్యక్షులుగా మాదాసుల రంగస్వామి మాదిగ,జైభీమ్ ఎమ్మార్పీఎస్ బైచిగేరి గ్రామ అధ్యక్షుడుగా మాదాసుల చిన్న మాదిగ,బైచిగేరి గ్రామ ఇంచార్ ్జగా మాదాసుల సందీప్ మాదిగ, గ్రామ ఉపాధ్యక్షులుగా మాదాసుల నవీన్ మాదిగ,గ్రామ ప్రధాన కార్యదర్శిగా మాదాసుల రాజశేఖర్ మాదిగ,కార్యదర్శిగా మాదాసుల అనిల్ మాదిగ,కోశాధికారిగా మాదాసుల ఈరన్న మాదిగ,కన్వినర్‌గా మాదాసుల మోహన్ మాదిగ,అధికార ప్రతినిధిగా మాదాసుల వినోద్ మాదిగ,సభ్యులుగా మాదాసుల సోమన్న మాదిగలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ కమిటీలను ఎన్నుకొని బడుగు,బలహీన వర్గాలను ఐకమత్యం చేస్తు రాజ్యాధికారం సాధించే దిశగా పోరాడి,దళిత గిరిజనులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడుతామని మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి గుమ్మల సుధాకర్,మండల ఉపాధ్యక్షులు గుమ్మల ఆనంద్,గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కప్పట్రాళ్ల బొజ్జమ్మను కలిసిన పలువురు నాయకులు

**దేవనకొండ,నవంబరు 15,ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులను తెదేపా సీనియర్ నాయకులు వైకుంఠం శివప్రసాద్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి,పలువురు టిడిపి నాయకులు బొజ్జమ్మ,రామచంద్రనాయుడులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అభినందనలు తెలియజేశారు.

# డి.డి.ఓ.భాధ్యతలు నుండి తప్పించండి కార్యదర్శిలు

**నందికొట్కూరు,నవంబర్ 15,ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్యదర్శిలను సచివాలయ డి.డి.ఓ.భాధ్యతల నుండి తప్పించాలని కోరుతు పంచాయితీ కార్యదర్శిలు మండల అభివృద్ధికారి సుబ్రమణ్యం శర్మ కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి కేవలం సచివాలయ సిబ్బందిలో ఒక సిబ్బంది మాత్రమే పంచాయితీ కార్యదర్శి తన మాతృశాఖ ఆదేశాల మేరకు సంచాయితీ పరిపాలన చూస్తూ మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించబడు వివిధ సర్వేలు,పనులు మిగితా సచివాలయ సిబ్బందికి కేటాయించ బడినట్లే పంచాయితీ కార్యదర్శి కూడా కేవలం తనకు కేటాయించ బడిన క్లస్టర్ లకు మాత్రమే భాధ్యత వహిస్తాడు. కావున వెంటనే డి.డి.ఓ.భాధ్యతల నుండి తప్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నూరుల్లా, శరత్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాల్మీకి వర్క్‌షాప్ చర్చా వేదిక జయప్రదం చేయండి

**నందికొట్కూరు,నవంబర్ 15,ప్రభాతవార్త:** ఈ నెల 17న అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి వాల్మీకి వర్కషాప్ చర్చా వేదికను జయప్రదం చేయాలని నియోజకవర్గం వాల్మీకి సంఘం అధ్యక్షుడు గుజ్జుల గౌరీశ్వరనాయుడు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణకు చట్టబద్ధత కోసం పోరాటం చేయాలని అన్ని అంశాలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన వాల్మీకి వర్క్‌షాప్ కు వాల్మీకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుల శ్రీనువాసులునాయుడు, నల్లబోతుల రాజశేఖర్, మండ్ల మహేష్, ఎం.బి.రాంబాబునాయుడు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలి

**దేవనకొండ,నవంబరు 15,ప్రభాతవార్త**

విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం ఆ పార్టీ కేంద్ర,రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు ప్రజల పట్ల ప్రభుత్వ విధానాలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు యూసుఫ్‌భాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరశేఖర్,అశోక్,సూరిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయకుండ భారాలు వేసే పని పెట్టుకుందన్నారు. ఈ నెల 8నుండి 13వ తేదీ వరకు ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లాలో ప్రజాపోరు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌలుట్ల,బండ్లయ్య,రాముడు, మహేష్,బజారి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సమాచారం ఇచ్చిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**మంత్రాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త:** తప్పుడు సమాచారం ఇచ్చిన మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఫోరంఫర్ ఆర్‌టిఐ లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ విజయ్‌కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 2019-2024 సంవత ్సరం వరకు రచ్చుమర్రి గ్రామంలో జరిగిన ప్రభుత్వ పనులు,వాటికి అయిన ఖర్చుల వివరాలను ఆర్‌టిఐ ద్వారా పంచాయతీ కార్యదర్శి,ఎంపిడిఓను అడగడం జరిగిందన్నారు.అయితే సమాచారం అడిగిన నాలుగు నెలలకు గాను తప్పులతడకగా సమాచారం అందించి మమ అనిపించారన్నారు.నేను అడిగిన సమాచారానికి అధికారులు ఇచ్చిన సమాచారానికి అస ్సలు పొంతన లేదన్నారు.తప్పుడు సమాచారం ఇచ్చిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.అదేవిధంగా గ్రామంలో జరిగిన ప్రతిపనిని విచారణ జరిపించేందుకు ప్రత్యేక అధికారిణి నియమించాలని కోరతామన్నారు.మంత్రి నారాలోకేష్‌కు సైతం పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు చేస్తామన్నారు.ప్రభుత్వం తరుపున జరిగే ప్రతిపనిలో పారదర్శకత ఉండాలనే తమముఖ్య ఉద్దేశమన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాల అమలు ఎప్పుడు..?

**తుగ్గలి,నవంబరు 15,ప్రభాతవార్త**

సూపర్‌సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి నుంచి అమలు చేస్తుందని సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరాములు ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక తహాశీల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తహాశీల్దార్ రమాదేవికి డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు ఐదు నెలలు పైబడినా సూపర్‌సిక్స్ పథకాలను అమలు కాలేదన్నారు. తల్లికి వందనం పేరుతో పేద విద్యార్థి తల్లుల ఖాతాలో రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ బృతి,ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సహాయం రూ.20వేలు,ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగరాజు,రంగస్వామి,నారాయణతో పాటు మరింతమంది పాల్గొన్నారు.

# టిడిపి సైనికులుగా మారండి..!

**:- టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్‌నాయుడు**

**తుగ్గలి,నవంబరు 15,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సంక్షేమాభివృద్దితో పాటు సుపరిపాలన అందిస్తున్న టిడిపి పార్టీలో సభ్యులుగా చేరి పార్టీ బలోపేతానికి సైనికులుగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,టిడిపి నాయకుడు అప్పవేణులు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ఆ కుటుంబానికి భరోసాగా నిలిచి అన్నివేళలా పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రభుత్వ పథకాలతో పాటు పార్టీ నుంచి ప్రత్యేకంగా ప్రమాద భీమా లభిస్తుందన్నారు. దీంతో మనమంతా టిడిపి సభ్యులుగా చేరి పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు పార్టీ సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,టైలర్ కంబగిరి ఈశ్వరయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్,బిసి సెల్ మండల అధ్యక్షుడు జొన్నగిరి సంఘాల కృష్ణ,లక్ష్మణస్వామి,ఓబులేసు,మైరాముడుతో పాటు మరింతమంది టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం విధ్యార్థులకు అలవాటు చేయాలి

**మంత్రాలయం,నవంబర్ 15,ప్రభాతవార్త:** ప్రతిరోజు పుస్తక పఠనాన్ని విధ్యార్థులకు అలవాటు చేయాలని గ్రంధాలయ అధికారిణి వసంతలక్ష్మి అన్నారు.57వ గ్రంధాలయ వారోత ్సవాల్లో భాగంగా శుక్రవారం మంత్రాలయంలోని గ్రంధాలయంలో విధ్యార్థులకు పుస్తక పఠనం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విధ్యార్థులకు మంచి తెలివి వస్తుందన్నారు.విధ్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేవి గ్రంధాలయాలే అన్నారు.గ్రంధపఠనంపై ఆసక్తి పెంచుకుంటే విజయాలు సాధించవచ్చన్నారు.అనంతరం విధ్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

# దేదీప్యమానంగా లక్షదీపోత్సవం - పుష్కరిణీ హారతి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్15, ప్రభాతవార్త**
కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారంనాడు పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది. లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**పుష్కరిణి హారతి(దశవిధ-హారతులు):** శుక్రవారంనాడు కార్తిక పౌర్ణమి సందర్భంగా రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతులు సమర్పించబడ్డాయి.

**దశహారతులు - దర్శనఫలం:**
1)-ఓంకారహారతి:-పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం. ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి. సకల శుభాలు కలుగుతాయి.
2)-నాగహారతి:-ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తోలగిపోతాయి. సంతానం కలుగుతుంది.
3)-త్రిశూలహారతి:-ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడుతాయి.
4)-నందిహారతి:-ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దు:ఖము ఉండవు. అనందం, ఉత్సాహం, లబిస్తాయి.
5)-సింహహారతి:-ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.
6)-సూర్యహారతి:-ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లబిస్తుంది.
7)-చంద్రహారతి:-ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లబిస్తుంది.
8)-కుంభహారతి:-ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదల కలుగుతాయి.
9)-నక్షత్రహారతి:-ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి, చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.
10)-కర్పూరహారతి:-ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.

# పెద్దఎత్తున రేషన్ బియ్యం.. స్వాధీనం

- 200 బ్యాగులు బియ్యం పట్టివేత
- బహిరంగ మార్కెట్‌లో రూ.1.60 లక్షలు విలువ
- వ్యక్తిపై కేసు నమోదు,వాహనం సీజ్

**మాధవరం(మంత్రాలయం), నవంబర్ 15, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద పెద్దఎత్తున అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం, రాయచూరు పట్టణానికి చెందిన భరత్ అనేవ్యక్తి ఓ వాహనం ఇచ్చి ఆదోని నుండి రాయచూరుకు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తీసుకురావాలనే ఆదేశాల మేరకుడ్రైవర్ చింతలకుంట శ్రీకాంత్ అనేవ్యక్తి ఏసర్ వాహనంలో సుమారు 200 బ్యాగుల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా చెక్‌పోస్ట్‌వద్ద విధులు నిర్వహిస్తున్న సిఐ నాయుడు వాహనాన్ని నిలిపి తనిఖీ చేశాడన్నారు. ఇందులో అక్రమ రేషన్‌బియ్యం ఉన్నట్లు గుర్తించారు. వాహనాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తహశిల్దార్ రవి ఆదేశాల మేరకు ఆర్ఐ ఆదాము పంచనామా నిర్వహించారు. బహిరంగ మార్కెట్‌లో ఈ బియ్యం విలువ రూ.1.60 లక్షలు ఉంటుందన్నారు. వ్యక్తిపై కేసు నమోదుచేసి, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నరసప్ప, కానిస్టేబుల్ వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిఒక్కరు టిడిపి సభ్యత్వం తీసుకోవాలి

**- తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**



**ఆదోని, నవంబరు 15, ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు టిడిపి సభ్యత్వం నమోదు తీసుకోవాలని టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ వార్డు బావాజీ పేటలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకుని టిడిపి సైనికులుగా మారాలన్నారు. రూ.100లతో టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద భీమా రూ.5లక్షల వరకు ఉంటుందన్నారు. గ్రామ, పట్టణాల్లో పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిమ్మప్ప, బుద్దారెడ్డి, రామస్వామి, గోనబావి గోపాల్, మల్లికార్జున, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 20 నుండి ఇసుక నిల్వ డిపోలు ప్రారంభం-కలెక్టరు

**నంద్యాల, నవంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**
ఈనెల 20వ తేది నుండి మినరల్ డీలరు లైసన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోటు ప్రారంబించేందుకు చర్యలు తీసుకున్నటుట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి మైనింగ్ శాఖ ప్రిన్సుపుల్ సెక్రటరీముఖేష్‌కుమారు మీనాకు వివరించారు. శుక్రవారము అమరావతి సచివాలయం నుండి మైనింగ్ శాఖ ప్రిన్సుపల్ సెక్రటరీ ముఖేస్‌కుమార్ మీనా ఇసుక సరఫరాపై అన్ని జిల్లాలకలెక్టర్లతో వీడియో కాన్‌పరెన్సు నిర్వహించారు,. కలెక్టరు చాంబర్‌నుండి జిల్లా కలెక్టరు రాజకుమారి, జేసి విష్ణుచరణ్‌లు వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు. ఈసందర్బముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్‌లు లేనందున ఇసుక వినియోగదారులసౌలభ్యము కోసం లైసన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంబించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మైనింగ్ శాఖ ప్రిన్సుపులఖ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. నంద్యాల, బనగానపల్లె లో టన్ను ఇసుక రూ 884, నందికోట్కూరులో టన్ను ఇసుక రూ 744, అళ్లగడ్డలో టన్ను ఇసుక రూ 719 ప్రకారము ప్రభుత్వం నిర్ధారించిన ధరకే వినియోగదారులకు ఖఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు ప్రిన్సుపుల్ సెక్రటరీకి నివేదించారు. అత్మకూరు, డోనర్ నియోజక వర్గాల్లో కూడా ఇసుక నిల్వల నిర్వహణకు టెండర్లు అహ్వానించామని ఈ నెల 19తర్వాత అర్హులైన వెండర్లను ఖరారాఉ చేసి మినరల్ డీలరు లైసన్సులు మంజూరు చేస్తామని కలెక్టరు తెలిపారు. అనంతకు మంఉదు మైని ంగ్ శాఖ ప్రిన్సుపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇసుక రీచ్‌లు ఎన్ని పనిచేస్తున్నవి ఎన్ని ఇంకను ప్రారంబించాల్సినవి ఎన్ని అందుఎబాటులోఉన్నాయి. ఇసుక సరఫరా కొరకు ఏజెన్సీల ఎంపిక ప్రస్తుతము ఇసుక రేట్లు బల్క్ రిజిస్ట్రేషన్ మరియు సరఫరా అంతరాష్ట్ర చేక్‌పోస్టులలో నిఘా తదితర అంశాలలో



జిల్లాల వారీగా మైనింగ్ శాఖ ప్రిన్సుపల్ సెక్రటరీ కలెక్టర్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు ఫైన్‌లేజ్ చేయని చోట్ల వెంటనే టెండర్లనరు పిలిచి ఒక వారంలోగా ఏజేన్సీలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు అదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు ఇసుకను అందిస్తోంది సరిహద్దు చెక్‌పోస్టులో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు ఈవీడియాఓ కాన్ఫరెన్సులో భూగర్భగనుల శాఖ ఏడి వేణుగోపాల ,అర్‌డబ్యుయస్ యస్‌ఈ మనోహరు తదిరులు పాల్గొన్నారు.

# సుంకులమ్మగడ్డ వద్ద.. బయటపడిన గొయ్యి..!



**మిడుతూరు, నవంబర్15, ప్రభాతవార్త;**
మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన కాజీపేట గ్రామ పరిధిలోని సుంకులమ్మ గడ్డ వదద పురాతన గొయ్యి బయటపడింది. గ్రామ సమీపంలో రహదారి పక్కనే ట్రాక్టర్ వెళుతండగా ఈ గుంత ఏర్పడింది. వెంటనే స్థానికులు గుంతపై మట్టిని తొలగించగా రాళ్లతో కట్టిన గుండ్రటి బావి లాంటి గుంత ఏర్పడింది. దీంతో స్థానికులు ఆశ్చర్యపోయారు. ఇదిలా ఉండగా గుంత బయటపడడంతో ఆ ప్రాంతంలో ఏమైనా నిధి నిక్షేపాలు ఉన్నాయని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే గతంలో పూర్వీకులు ఇలాంటి వాటిని ఏర్పాటు చేసి నిధి నిక్షేపాలు రహస్యంగా దాచిపెట్టడం అనేది పలు ప్రాంతాల్లో బయటపడుతున్న విషయం అందరికీ తెలిసినదే. కనుక ఈ ప్రాంతంలో గొయ్యి ఏర్పడడంతో అందరూ దృష్టి నిధి, నిక్షేపాలపై పడింది. అందరి నోటా అదే చర్చ.

# శ్రీగిరిలో వైభవంగా జ్వాలాతోరణం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్15, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రంమైన శ్రీశైలక్షేత్రంలో సాయంత్రం ఆలయం ముందుగల గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణం నిర్వహించడం జరిగింది. ఈ జ్వాలా తోరణం కార్యక్రమంలో కార్తికమాసం స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర అజాద్, శ్రీశైలం దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, అదికారులు, అర్చకస్వాములు, సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. గంగాధర మండపం వద్ద జ్వాలాతోరణోత్సవానికి ఆయా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ స్తంభంపై వేలాడే విధంగా నేతితో తడిపిన నూలు వత్తులను ఏర్పాటు చేసి నెయ్యిని పోసి జ్వాలా తోరణాన్ని వెలిగించడం జరిగింది. పురాణపరంగా త్రిపురాసురులను సంహరించిన తరువాత పరమేశుని దృష్టిదోషపరిహారం కోసం, ఇంకా



విజయుడైన అతని గౌరరవార్ధం పార్వతీదేవి మొదటగా ఈ జ్వాలాతోరణోత్సవాన్ని జరిపించిందనీ, అప్పటి నుండి ఇది ఆచారమైందని చెప్పబడుతోంది. అందుకే ఆలయంలో ఈ జ్వాలా తోరణోత్సవాన్ని జరపడం సంప్రదాయమైంది. కాగా తోరణంలో కాలిన నూలువత్తుల నుండి వచ్చిన భస్మాన్ని భక్తులు నుదుట దరించడం ఎంతో విశేషంగా భావిస్తారు. ఈ విధంగా ధరించడం వలన ఆరోగ్యం, ఆయుష్షు, ఐశ్వర్యం లబిస్తుందని విశ్వాసం.

# శ్రీశైలంలో బద్రత ఏర్పాట్లను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పి



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్15, ప్రభాతవార్త**
కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారంనాడు నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా శ్రీశైలంలో బద్రత ఏర్పాట్లును పరిశీలించారు. ఈక్రమంలోనే జ్వాలతోరణం కార్యక్రమంకు అవసరమైన కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని శివాలయాలలో కార్తికపౌర్ణమి పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకోని భక్తుల రద్దికి అనుగుణంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన పోలిసులతో ముందస్తుగా భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందని వ్యాక్యనించారు. శ్రీశైలంలో జరుగుతున్న జ్వాలతోరణం కార్యక్రమం, భక్తులు వెళ్లే క్యూలైన్లు, పార్కింగ్‌ప్రదేశాలు, దేవలయ పరిసర ప్రాంతాలు, ట్రాపిక్ ఇబ్బంది లేకుండా తదితర ప్రాంతాల్లో పరిశీలించడం జరిగిందన్నారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశాలు, పాతళగంగ మెట్ల మార్గం అయా ఏరియాల్లో సంబందింత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని వివరించారు. శ్రీశైలం దర్శనానంతరం భక్తులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పి చంద్రబాబు, ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామాంజీనాయక్, శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి. ప్రసాదరావులు పాల్గొన్నారు.

# ఏపి స్టేట్ ఫైబర్‌కు సమర్థుడిని ఎంపిక చేశారు సియం-బిసి



**నంద్యాల, నవంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర ఫైబర్ నెట్‌కు లిమిటెడ్‌కు ముఖ్యమంత్రి మంచి పట్టు సమర్దుథడైన జివీరెడ్డి ఎంపిక చేశారని రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి అన్నారు. రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్‌చైర్మన్‌గా జివీరెడ్డి ఎంపికైనారు అయన శుక్రవారము ఉదయం బాద్యతలు చేపట్టారు. దీనికి రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక శాఖల మంత్రి బిసి జనార్దనరెడ్డిని అహ్వానించారు. దీనితో బిసి అక్కడిక చేరుకోగా బారీ స్వాగతము పలికారు. జివీరెడ్డి అతని కుటుంబ సభ్యులు ఎదురేగి అయనకు స్వాగతము పలికారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ ఈ పోస్టుకు ముఖ్యమంత్రి సరిఅయినే వ్యక్తి సమర్థుడిని ఎంపిక చేశారని చెప్పారు.

# బైకుని డీకొట్టిన టిప్పర్ బార్య మృతి.. భర్తకు తీవ్రగాయాలు

**నంద్యాల, నవంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**



నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన బార్యభర్త బైకుపై వస్తుండగా నంద్యాల వద్ద టిప్పర్ డీకొట్టడముతో బార్య మృతి చెందగా భర్తకు తీవ్రగాయాలు అయ్యాయి. శుక్రవారము ఉదయం కొత్తపల్లెకు చెందిన మౌళాలి అతని బార్య కలిసి బైకులో నంద్యాలకు వస్తుండగా వెనుక వైపునుండి టిప్పరు డీకొట్టింది. దీనితో మౌళాలి బార్య అక్కడిక్కడే మృతి చెందాగా భర్త తీవ్ర గాయాలతో బ్రతలికి బయట పడ్డారు. అతనిని 108 అంబులోన్సులో నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి తరలించారు.

# హంద్రీ నది నుంచి ఇసుక తరలిస్తే చర్యలు

**- ఆర్‌డబ్ల్యుఎస్ డి.ఇ శ్రీనివాసులు హెచ్చరిక**

**కోడుమూరు, నవంబర్ 15, ప్రభాతవార్త ః**
రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కోడుమూరు హంద్రీ నదీ తీరప్రాంతాల దగ్గర ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని కోడుమూరు ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ శ్రీనివాసులు హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన ప్రాంతాల నుంచి ఇసుకను తరలించాలి కానీ ప్రజల జీవనాధారమైన హంద్రీ నది నుంచి ఇష్టాను సారంగా ఇసుకను తరలిస్తే ప్రజల దాహార్తిపై తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోకావాల్సి ఉంటుందన్నారు. మంచి నీటి పథకాల దగ్గర నుంచి 500 అడుగుల దూరం వరకు ఇసుకను తరలించరాదని, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే, అలాంటి ఇసుకను తరలించే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. ఈ విషయంపై తాము ఇది వరకే కోడుమూరు పోలీస్ అధికారుల దృష్టికి తీసుకుపోయామన్నారు. అంతే గాక వచ్చే ఎండకాలంలో ప్రజలకు మంచి నీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నదీ తీర ప్రాంతాల పరిధిలో ఉన్న గ్రామాల సర్పంచులతో ఇసుక తరలింపును అడ్డుకునేందుకు అవసరమైన చర్యలను తీసుకునేందుకు కార్యచరణను రూపొందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల దాహార్తికి ఉపయోగపడే ఇసుకను కాపాడడం మన బాధ్యతగా వ్యవహరిస్తే తప్పా రాబోయో మంచి నీటి ఎద్దడిని ఎదుర్కొలేమన్నారు.

# అయ్యప్ప, జలకంఠేశ్వర స్వాములను దర్శించుకున్న వీరభద్రగౌడ్



**ఆలూరు, నవంబరు 15, ప్రభాతవార్త**
ఆలూరు పట్టణంలో వెలసిన మహాశక్తివంతమైన శ్రీ జలకంఠేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోని స్వాముల వారిని శుక్రవారం ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ దర్శించుకున్నారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ జలకంఠేశ్వర స్వామి, అయ్యప్ప స్వామిలను దర్శించుకునేందుకు విచ్చేసిన వీరభద్రగౌడ్‌కు ఆలయ పూజారులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుళ్లను ప్రార్థించినట్లు వీరభద్రగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు, జలకంఠేశ్వర స్వామి కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, పట్టణ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన..

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్15, ప్రబాతవార్త**
కార్తిక పౌర్ణమి సందర్భంగా శుక్రవారంనాడు శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార ్చన జరిపించబడింది. ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గోనే అవకాశం కూడా కల్పించబడింది. కాగా మొత్తం 20 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరుపుకున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహరాష్ట్ర, పశ్చిమబెంగాల్, గుజరాత్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలను నిర్వహించుకోవడం జరిగింది. లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరిగింది. అనంతరం లక్షకుంకు మార్చన జరిపించబడింది. కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్చించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు. కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందు కువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది. ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. శ్రీశైలదేవస్థానం. ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్. ఓపి. గోఓవి, ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

# రీ సర్వేలో సమస్యలున్న భూములను పరిశీలించిన సబ్ కలెక్టర్..

**కోసిగి, నవంబరు 15, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేలో సమస్యలున్న భూములను ఆదోని సబ్ కలెక్టర్ భరత్వాజ్ మౌర్య శుక్రవారం పరిశీలించారు.. కోసిగిలోని పెండేకల్ రెవెన్యూ పొలాల భూములను తహశీల్దార్ నిత్యానందరాజు, ఉపతహశీల్దార్ రుద్రగౌడ్‌లతో కలసి సబ్ కలెక్టర్ భరత్వాజ్‌తనిఖీ చేసారు.. పులికనుమ రిజర్వాయర్ సమీపంలో ఉన్న పెండేకల్ భూముల రికార్డులను సర్వే ఇన్స్‌పెక్టర్ వేణుసూర్యతో కలసి తనిఖీచేసారు.. ఏవైన తప్పులు ఉంటే సవరణలు చేసి సరిచేస్తామని రైతులతో సబ్ కలెక్టర్ మాట్లాడారు.. రైతులు భూముల సర్వే విషయంలోఎలంటి ఆందోళన చెందరాదని, సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారుల ద్వారా వాటిని పరిష్కారించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని భూములను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీరాములు, తిక్కస్వామి, విఆర్‌వోలు బసవరాజు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..



# యాగంటిలో వైభవంగా కార్తీక లక్ష దీపోత్సవం

**- దీపోత్సవంలో ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీజేఆర్ సతీమణి ఇందిరమ్మ**

**బనగానపల్లె, నవంబర్15, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం పవిత్ర కార్తీకమాసోత్సవంలో భాగంగా కార్తీక పౌర్ణమి వేడుకలను అత యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు పెద్దపుష్కరిణిలో స్నానాలు ఆచరించి ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ యాగంటి క్షేత్రానికి విచ్చేసి గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుండి తల పై దీపోత్సవంతో పెద్దపుష్కరిణి ఎదురుగా ఉన్న వేదిక పై దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత యనారాయణ శర్మ, దేవేంద్రశర్మ, రాఘవేంద్రశర్మ, మంజునాథశర్మ, ఎస్ఐలు దుగ్గిరెడ్డి, రాజారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

